# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

**నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954**



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: తెలంగాణ    సంపుటి : 1    సంచిక : 08  శనివారం 17- 8-2024    పేజీలు : 4    వెల రూ.- 3



## రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌తో

# ఫాక్స్‌కాన్ ఛైర్మన్ భేటీ

అరగంట పాటు వివిధ అంశాలపై చర్చ

ఫోర్త్ సిటీ ఏర్పాటుపై సుదీర్ఘ చర్చ

పెట్టుబడులు పెట్టేందుకు ఫాక్స్‌కాన్ సానుకూలత



న్యూఢిల్లీ,ఆగస్ట్16 **మన వెలుగు**
సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కిడికి వెళ్లినా తెలంగాణకు పెట్టుబడులు రప్పించడమే లక్ష్యం గా అడుగులు వేస న్నారు. ఈ విషయంలో ఆయన సక్సెస్ అవుతున్నారు కూడా. రెండు రోజుల పర్యటన లో భాగంగా ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు భేటీ అయ్యారు. దాదాపు అరగంట పాటు వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతోనూ సమావేశమయ్యారాయన తెలంగాణలో నాలుగో సిటీని ఏర్పాటు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబా ద్, సైబరాబాద్ ఉండగా, ముచెర్లలో నాలుగో సిటీకి ప్లాన్ చేస్తున్నారు. అక్కడ స్పోర్ట్స్ మాత్రమే కాకుండా ఐటీ, హెల్త్ విభాగాలను రప్పించేందుకు ప్రణాళికలు రచించారు. అమెరికా, కొరియా టూర్‌లో కొత్త సిటీ గురించి రేవంత్ టీమ్ చెప్పడం, తాను పర్యటనకు వస్తామన్నారు అక్కడి



## బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్య

- విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి
- కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుంది
- రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారు
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



## సీఎం రేవంత్‌తో అభిషేక్ మనుసింఘ్వీ భేటీసీఎం రేవంత్‌తో అభిషేక్ మనుసింఘ్వీ భేటీ

## జమ్ము-కశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

- సెప్టెంబర్18న తొలిదశ, 25న రెండో దశ ఎన్నికలు
- అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు.. అక్టోబర్4న ఫలితాలు
- మొత్తం 90 నియోజకవర్గాలకు ఎన్నికలు
- ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ




## హైదరాబాద్ నగరంలో పలుచోట్ల భారీ వర్షం

మరో రెండ్రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం




## దేశ వ్యాప్తంగా వైద్యుల నిరసన




- అన్ని రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు
- ఆందోళనల్లో పాల్గొన్న వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు
- మమత రాజీనామా చేయాలంటూ బీజేపీ నిరసన
- ప్రభుత్వం, పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- ప్రభుత్వ యంత్రాంగం యొక్క సంపూర్ణ వైఫల్యమంటూ వ్యాఖ్యలు
- హత్య కేసులో సీబీఐ దర్యాప్తు ముమ్మరం




## సత్యసాయి జిల్లా కేంద్రం మార్పు..!

- హిందూపురాన్ని జిల్లా హెడ్ క్వార్టర్ గా చేయాలి
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు




## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం

## ఇస్రో బృందానికి కేటీఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్,ఆగస్ట్16**మన వెలుగు** శ్రీహరికోటలోని షార్ నుంచి ఈ వాహన నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం ద్వారా 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు.

మొత్తం 17 నిమిషాల పాటు ఈ ప్రయోగం సాగింది. విపత్తు నిర్వహణలో సమాచారం ఇచ్చేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వతాలపై ఇది పర్యవేక్షించనుంది. ఇస్రోకు చెందిన యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో ఈవోఎస్‌ను అభివృద్ధి చేశారు.

ఇందులో ఉండే ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్(ఈవోఐఆర్) పేలోడ్ మిడ్ -వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లో చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో పేర్కొంది.

ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఇస్రో బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు · తెలుగు దినపత్రిక
శనివారం 17 ఆగస్టు 2024

# దేశ వ్యాప్తంగా వైద్యుల నిరసన

కోల్‌కతా,ఆగస్ట్16 కోల్‌కతా హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. వైద్యురాలి హత్యాచారం తర్వాత నెమ్మదిగా ఆందోళనలు సాగుతున్న తరుణంలో ఒక్కసారిగా అల్లరిమూకలు.. ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేందుకు ప్రయత్నించడంతో తాజాగా ఈ ఆందోళనలు మరింత ఉధృతం అయ్యాయి. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. తాజాగా కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రి దగ్గర బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. సీజీఓ కాంప్లెక్స్ వెలుపల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారుల్ని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులకు–బీజేపీ శ్రేణుల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది.ఇదిలా ఉంటే కోల్‌కతా ఘటనకు నిరసనగా శనివారం ఉదయం 6 గంటల నుంచి దేశవ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల్లో వైద్య సేవలను నిలిపివేయనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రకటించింది. ఎమర్జెనీ వైద్య సేవలకు మాత్రం మినహాయింపు ఉంటుందని తెలిపింది. అత్యవసర సేవలందించే క్యాజువాలిటీలు పని చేస్తాయని ప్రకటనలో పేర్కొంది. కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన భారతీయుల్ని తీవ్రంగా కలిచివేస్తోంది. ఆమె హత్యాచారానికి గురైన తీరు గుండెల్ని పిండేస్తోంది. అత్యంత క్రూరంగా ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లుగా పోస్టుమార్టం రిపోర్టు తేటతెల్లం చేస్తోంది. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించినట్లుగా కూడా అర్థమవుతోంది. ఆమె చాలా ఘోరంగా హింసకు గురైనట్లుగా ఘటనాస్థలిని బట్టి స్పష్టమవుతోంది. ఇదిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం విచారణ తాత్సారం చేయడంతో కోల్‌కతా హైకోర్టు జోక్యం పుచ్చుకుని సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఇక దర్యాప్తు బృందం.. సంఘటనాస్థలిని పరిశీలించి వెళ్లిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే అల్లరిమూకలు ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేసే ప్రయత్నం చేశారు. కాగా ఈ కేసులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, ఘటన జరిగిన ఆర్‌జీ కర్ ఆస్పత్రి యాజమాన్యం, పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కోల్‌కతా పోలీసుల వైఫల్యంతో ఈ కేసును ఇప్పటికే సీబీఐకి అప్పగించింది హైకోర్టు. ప్రభుత్వ యాజమాన్యంలో మెడికల్ కాలేజీ, ఆస్పత్రిలో ఆగస్టు 9న లేడీ డాక్టర్ దారుణంగా హత్యకు గురైంది. నైట్ డ్యూటీలో ఉన్న ఆమెపై అత్యాచారం చేసి, చంపేశారు. శుక్రవారం తెల్లవారుజామున కాలేజీ సెమినార్ హాలులో ఆమె మృతదేహం నగ్నంగా కనిపించింది. ఈ కేసులో సంజయ్ రాయ్ అనే నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, పోస్టుమార్టం నివేదికలో ఆమె శరీరంలో 150 మిల్లిగ్రాముల వీర్యం దొరకడంతో ఇది సామూహిక అత్యాచారంగా బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టుకి తెలిపారు. ఇదిలా ఉంటే, గురువరాం "రిక్లెయిమ్ ది నైట్" పేరుతో బాధితురాలికి న్యాయం జరగాలని వైద్యులు, మహిళలు పెద్ద ఎత్తున ఆస్పత్రి ముందు నిరసన తెలిపిన సమయంలో, ఓ గుంపు ఆస్పత్రికలోకి ప్రవేశించి విధ్వంసానికి పాల్పడింది. సాక్ష్యాలను నాశనం చేయాలనే ఉద్దేశంలో ఇలా వ్యవహరించారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నారు.

తాజాగా ఈ విధ్వంసంపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. "ప్రభుత్వ యంత్రాంగం యొక్క సంపూర్ణ వైఫల్యం" విధ్వంసానికి దారితీసిందని చెప్పింది. రాష్ట్ర పోలీసుల వైద్య సదుపాయాలను, అక్కడ పనిచేస్తున్న వైద్యుల్ని రక్షించలేకపోతే దానిని మూసేయాలంటూ బెంగాల్ ప్రభుత్వంపై విరుచుకుపడింది. ముందస్తు ప్రణాళికతో జరిగిన విధ్వంసంపై మధ్యంతర నివేదిక సమర్పించాలని సీబీఐని హైకోర్టు ఆదేశించింది. విధ్వంసం గురించి రాష్ట్రం తరుపున కోర్టుకు విన్నవిస్తూ.. సుమారు 7000 మంది గుంపు వచ్చిందని, ఆ సంఖ్య అకాస్మత్తుగా పెరిగిందని, తమ దగ్గర వీడియోలు ఉన్నాయని, వారు బారికేడ్లు బద్దలు కొట్టారని, టియర్ గ్యాస్ ప్రయోగించామని, 15 మంది పోలీసులకు గాయాలయ్యాయని చెప్పింది. అయితే, వారి వాదనల్ని విన్న కోర్టు.. పోలీసులకు తెలియకుండా ఈ ఘటన జరిగిందని నమ్మడం చాలా కష్టమని వ్యాఖ్యానించింది.

## రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ భేటీ

(మొదటి పేజి (తరువాయి)

వ్యాపారవేత్తలు.రెండురోజుల టూర్‌లో భాగంగా ఢిల్లీకి వెళ్లారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ క్రమంలో ఆయనతో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు సమావేశమయ్యారు.ఫోర్త్ సిటీ ఏర్పాటు గురించి ఆయనకు వివరించారు. ఈ విషయంలో మీ విజన్ అద్భుతంగా ఉందన్నారు యంగ్. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తంచేశారు. ఇండస్ట్రీస్, సర్వీస్ సెక్టార్ల విస్తరణకు అపారమైన అవకాశాలు ఉండడంతో త్వరలో హైదరాబాద్‌ను సందర్శిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం తర్వాత ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఇరువురు మధ్య పెట్టుబడుల అంశం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై రాహుల్ ట్వీట్ చేశారు. యంగ్‌ని కలవడం చాలా ఆనందంగా ఉందని, సాంకేతిక ఆవిష్కరణలపై తాము చర్చలు జరిపామన్నారు. ఫాక్స్‌కాన్ కంపెనీ ఇప్పటికే తెలంగాణలో పెట్టుబడులు పెట్టింది. 1200 కోట్ల రూపాయలతో రంగారెడ్డి జిల్లా కొంగర కొలాన్‌లో ప్లాంట్ నెలకొల్పింది. ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరో నెల లేదా రెండు నెలల్లో ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. దీనిద్వారా తొలి ఏడాదిలో 25వేల మంది ఉపాది అవకాశాలు వస్తాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

## సీఎం రేవంత్‌తో అభిషేక్ మనుసింఘ్వీ భేటీ

న్యూఢిల్లీ,ఆగస్ట్16 ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు కాంగ్రెస్ సీనియర్ నేత, న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి. ఇరువురు మధ్య దాదాపు పావుగంట సేపు మాట్లాడినట్టు తెలుస్తోంది. వివిధ అంశాలపై చర్చించినట్టు తెలుస్తోంది. తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్విని కాంగ్రెస్ హైకమాండ్ ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ నుంచి ఒక సీటు ఉంది.గతంలో బీఆర్ఎస్‌లోవున్న కె కేశవరావు ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్‌కి వచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో రాజ్యసభ సీటుకు ఉపఎన్నిక అనివార్యమైంది. కేకే ప్లేస్‌లో అభిషేక్ మనుసింఘ్వీకి పెద్దల సభకు పంపించాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించింది.

## సత్యసాయి జిల్లా కేంద్రం మార్పు..!

హిందూపురం,ఆగస్ట్16 శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం మార్పుపై హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంగా పుట్టపర్తి కాకుండా హిందూపురాన్ని జిల్లా హెడ్ క్వార్టర్ గా చేయాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు బాలయ్య.. ఈ రోజు తన నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు.. స్వయంగా టిఫిన్ వడ్డించారు.. ఆ తర్వాత పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీబిజీగా గడిపారు.. అయితే, ఈ పర్యటనలోనే ఆయన హిందూపురంను జిల్లా కేంద్రంగా మార్చాలనే ప్రతిపాదనలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్టు వెల్లడించారు.. ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు..

## డాలస్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



డాలస్, టెక్సస్: డాలస్‌లో నెల కొని యున్న అమెరికా దేశం లోనే అతిపెద్దదైన మహాత్మా గాంధీ స్మారకస్థలి వద్ద వందలాది మంది ప్రవాస భారతీయులు భారతదేశ 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సస్ కార్యదర్శి రావు కల్వాల అందరికీ స్వాగతం పలుకుతూ వారాంతం కాకపోయినప్పటికీ అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావడం ఆనందదాయకమని, మహాత్మాగాంధీ మెమోరియల్ స్థాపించి 10 సంవత్సరాలు పూర్తయిందని, ఈ స్మారకస్థలి అన్ని విశేష కార్యక్రమాలకు ప్రధాన వేదిక అయిందని, దీన్ని సాకారం చెయ్యడానికి విశేష కృషిచేసి, నాయకత్వం వహించిన ప్రవాసభారతీయ నాయకులు డా. ప్రసాద్ తోటకూరకు, సహకరించిన అధికారులకు, ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్య

న్యూఢిల్లీ,ఆగస్ట్16( బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండించినా.. అది ఎప్పటికీ జరుగి తీరుతుందని అన్నారు. విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారని అన్నారు. విలీనం, పదవులు రాగానే.. కవితకు నాలుగు రాజ్యసభ సీట్లతో సమానంగా బెయిల్ వస్తుందని వెల్లడించారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్ లో ఉన్నారు. ఈరోజు ఢిల్లీలో ఫాక్స్‌కాన్–యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు.

ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకా శాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫాక్స్‌కాన్–యాపిల్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగంలోని పెద్దలను కూడా కలిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని సీఎం ఆహ్వానించనున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు మూడు రోజుల పాటు సీఎం రేవంత్ ఢిల్లీలోనే ఉండనున్నారు.

## హైదరాబాద్ నగరంలో పలుచోట్ల భారీ వర్షం

హైదరాబాద్,ఆగస్ట్16 బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురుస్తుంది. మరో రెండు గంటల పాటు భారీ వర్షం కురుస్తుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, బంజారా హిల్స్, మాధాపూర్, హైటెక్స్ సిటీ, పంజాగుట్ట, అమీర్ పేట్ పలు ప్రాంతాలలో వాన కురుస్తుంది. గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నగరవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతుండగా వర్షం కాస్త ఊరటనిచ్చింది. భారీ వానతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రుతుపవనాల ప్రభావంతో రానున్న రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరికొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.ఆగస్టు 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం


శ్రీహరికోట,ఆగస్ట్16 భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో మరో ఘనత సాధించింది. శ్రీహరికోట షార్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం సరిగ్గా 9 గంటల 17 నిమిషాలకునిప్పులు చిమ్ముతూ అంతరిక్షంలోకి వెళ్లింది. 17 నిమిషాల పాటు సాగిన ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కాగా.. 175 కిలోల ఈవోఎస్–08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులను పర్యవేక్షణ టార్గెట్ గా సైంటిస్టులు ఈ మిషన్ ను ప్రవేశపెట్టారు.ఈ ఎస్–ఎస్ఎల్వీ–డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కిలోమీటర్ల ఎత్తున శాటిలైట్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా డిజైన్ చేశారు. ఈవోఎస్–08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. ఇక ఈ శాటిలైట్‌లో మూడు పే లోడ్స్‌ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. అవి ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ , పేలోడ్ మిడ్–వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా–రెడ్‌లు.. ఇవి భూమికి సంబంధించిన చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. అలాగే ఇవి తీసిన పిక్స్ ని పరిశీలించి వాతావరణం పరిస్థితులు, విపత్తులపై అధ్యయనం నిర్వహిస్తారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు సేవలను అందజేయనుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో తెలిపింది. అంతేకాదు, ఇది %బూూం% ప్రాజెక్ట్‌కు అవకాశాలను తీసుకొస్తుందని, సరికొత్త మిషన్లకు శ్రీకారం చుడుతుందని ఇస్రో చెబుతోది. పీఎస్ఎల్వీ ప్రయోగాలకు ఎక్కు సమయం, ఖర్చు కూడా అధికమే. కానీ, ఎస్ఎస్ఎల్వీ చాలా ప్రత్యేకమైనది. తక్కువ ఖర్చు, సమయం, పరిమిత మానవవనరుల సాయంతో కేవలం 72 గంటల వ్యవధిలో ప్రయోగానికి సిద్ధం చేయవచ్చు. ఇది ఇస్రో వాణిజ్య ప్రయోగాలను మరింత రెట్టింపు చేయగలదని భావిస్తున్నారు.

## జమ్ము-కశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

న్యూఢిల్లీ,ఆగస్ట్16 జమ్ము–కశ్మీర్‌తో పాటు హర్యానా రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి కశ్మీర్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. పలు దశల్లో సమీక్షల అనంతరం కశ్మీర్‌లో ఎన్నికలకు ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు కూడా తీసుకున్నామని.. ఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబర్18న తొలిదశ, 25న రెండో దశ, అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు జరుగుతాయి. ఫలితాలు అక్టోబర్4న వెలువడతాయి. మొత్తం 90 నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అటు హర్యానలోని 90 నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 1న సింగిల్‌ఫేజ్‌లో పోలింగ్ జరగనుంది. ఫలితాలు 4న వెలువడతాయి. అక్టోబర్6 వరకూ రాష్ట్రంలో కోడ్ కొనసాగుతుంది. కాగా జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఇదే తొలి అసెంబ్లీ ఎన్నికలు. ఆగస్టు 9న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తన బృందంతో జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించారు. వీలైనంత త్వరగా ఇక్కడ ఎన్నికలు నిర్వహించేందుకు కమిషన్ కట్టుబడి ఉందని చెప్పారు. 2024 సెప్టెంబర్ 30లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిం చాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. వీలైనంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని, అక్కడ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎన్నికల సంఘం ప్రకారం.. ఉత్తర కాశ్మీర్‌లోని జిల్లాల్లో చాలా సవాళ్లు ఉన్నాయి. ఇక్కడ చాలా ప్రాంతాలు సున్నితమైనవిగా పరిగణించబడుతున్నాయి. ఉత్తర కాశ్మీర్‌లో అనంత్‌నాగ్, బారాముల్లా, బుద్గాం, బందిపూర్, గందర్‌బల్, కుప్వారా, కుల్గాం, పుల్వామా, షోపియాన్, శ్రీనగర్ జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడగా, దక్షిణ కాశ్మీర్‌లో కథువా, సాంబా, రియాసి, జమ్ము, ఉధంపూర్ వంటి జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడ్డాయి.జమ్మూ కాశ్మీర్‌లో ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించవచ్చని వర్గాల సమాచారం. జమ్మూకశ్మీర్‌లో చివరిసారిగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఏడాది కూడా ఐదు దశల్లో ఎన్నికలు జరిగాయి. బీజేపీ, పీడీపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మెహబూబా ముఫ్తీ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2018లో సార్వత్రిక ఎన్నికలకు ముందు భాజపా కూటమిని విచ్ఛిన్నం చేయడంతో మెహబూబా ముఫ్తీ ప్రభుత్వం పడిపోయింది. ఆ తర్వాత 2019లో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి కానీ అసెంబ్లీకి ఎన్నికలు జరగలేదు.జమ్మూ కాశ్మీర్‌లో డీలిమిటేషన్ తర్వాత, అసెంబ్లీలో మొత్తం సీట్లు 114 సీట్లకు పెరిగాయి. వాటిలో 24 సీట్లు పీవోకే పరిధిలోకి వస్తాయి. మిగిలిన 90 సీట్లలో 43 సీట్లు జమ్మూ డివిజన్‌లో, 47 సీట్లు కాశ్మీర్ డివిజన్‌లో ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో 87 స్థానాలకు పోలింగ్ జరిగింది. పీడీపీకి అత్యధికంగా 28 సీట్లు వచ్చాయి. దీంతో పాటు బీజేపీకి 25, నేషనల్ కాన్ఫరెన్స్‌కు 15, కాంగ్రెస్‌కు 12 సీట్లు వచ్చాయి. మూడు స్థానాలు ఇండిపెండెంట్లకు, 4 ఇతరులకు దక్కాయి. హర్యానాలోని 90 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించవచ్చు. ప్రస్తుతం ఇక్కడ బీజేపీ ప్రభుత్వం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 40 సీట్లు గెలుచుకుంది. మనోహర్ లాల్ ఖట్టర్ సీఎం అయ్యారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శనివారం 17 ఆగస్టు 2024

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని వాజ పెయి వర్ధంతి కార్యక్రమం



ఆదిలాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 16 : నిరంతరం ప్రజల కోసం పరితపించిన నాయకుడు, దేశం గర్వించదగ్గ మహా మనిషి మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజపేయి అని ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ , అన్నారు. అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మారుమూల గ్రామాలకు రోడ్ సౌకర్యం కల్పించిన ఘనత వాజపేయి దక్కుతుందన్నారు. దేశం గర్వించదగ్గ మహా మనిషి అటల్ బియారీ వాజపేయి అని కొనియాడారు. ప్రపంచ రాజకీయాలకే ఆయన ఆదర్శమని, అధికారం కోసం తాపత్రయపడకుండా ప్రజా సేవకు పాటు పడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లాలా మున్నా ఆకుల ప్రవీణ్ జోగు రవి దినేష్ మాటోరియా మహేందర్. ముకుందరావు రాజు సతీష్ తదితరున్నారు

## ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి



నాగిరెడ్డి పేట్, ( మన వెలుగు ) ఆగస్టు 16 : కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట్ కరెంట్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని జాలాల్ పూర్ గ్రామంలో చోటు చేసుకుంది ఎస్ఐ మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జలాల్ పూర్ గ్రామానికి చెందిన చిట్కుల పోచయ్య (38) గ్రామా శివారులోనీ తన వ్యవసాయ భూమిలో కరెంటు రాకపోవడంతో విద్యుత్ నియంత్రిక వద్ద వైర్లు తెగి ఉండడంతో,వాటిని సరి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని భార్య పారిజాతం పిర్యాదులో తెలిపారు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లారెడ్డి తెలిపారు.

## వర్షకొండ సబ్ స్టేషన్ ను ముట్టడించిన రైతులు

- కాలిపోయిన 150 మోటర్లు
- నష్టపరిహారం చెల్లించాలని సబ్ స్టేషన్ ముట్టడి



ఇబ్రహీంపట్నం, ( మన వెలుగు ) ఆగస్టు 16 :
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామ రైతులు వర్ష కొండ సబ్ స్టేషన్ ను 100 మంది రైతులు ముట్టడించారు. అక్కడే రెండు గంటల పాటు సబ్ స్టేషన్ లో రైతులు బైటాయించి ట్రాన్స్ కో అధికారులతో గొడవకు దిగారు. గత ఐదు రోజులుగా విద్యుత్ కోతలతో పొలాలు ఎండిపోయి భీటలు వారుతున్నాయని విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ ఇలాంటి విద్యుత్ కోతలు పెడితే ట్రాన్స్ కో అధికారులను గ్రామాల్లో నిర్భందిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కన వుండే గ్రామం 500 మోటార్ లు ఉండే కోమటి కొండాపూర్ కు రెండు ఫీడర్ ల ద్వారా 24 గంటలు విద్యుత్ అందిస్తున్నారని 1500 పైగా మోటార్ లో వుండే మా వర్ష కొండ గ్రామానికి ఒకే ఒక్క ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా అందించడం దారుణం అన్నారు.గత ఐదు రోజుల నుంచి తీవ్ర విద్యుత్ కోతల వల్ల రైతులకు చెందిన 150 మోటార్స్ కాలిపోయాయని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని లేకుంటే మెట్ పల్లి డివిజన్ విధ్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చారించారు. ఇప్పటికైనా నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఏఈ సతీష్ కు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలని రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహిళలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భగ్గుమన్న మహిళలు

- కంది శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన
- రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా
- కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన మహిళలు







ఆదిలాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 16 : బస్సులో ప్రయాణించే మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పై కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టాయి. కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఆవరణలో కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కేటీఆర్ ఫ్లెక్సీని చెప్పులతో కొడుతూ మహిళలు తమ నిరసన వ్యక్తం చేసారు. అనంతరం కేటీఆర్ ఫ్లెక్సీని దహనం చేసారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఓడించి బుద్ధి చెప్పినా ఇంకా బీఆర్ ఎస్ నేతల తీరు మారలేదని విమర్శించారు. బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలకు బస్సులు పెంచి బ్రేక్ డ్యాన్సులు , రికార్డింగ్ డ్యాన్సులు చేసుకోమనండి అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన మండి పడ్డారు. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే బీఆర్ఎస్ నాయకులు చూసి ఓర్వలేక పోతున్నారని అందుకే ఇలా వారి మనోభావాలు దెబ్బతినేలా కించ పరిచేలా వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. మహిళలను కించపరిచిన కేటీఆర్ వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజక వర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ దుర్ఘటనలను నిరసిస్తూ హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇచ్చోడ బంద్





బోథ్, ( మన వెలుగు ) ఆగస్టు 16 ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో బాంగ్లాదేశ్ లో హిందు వుల పై జరుగుతున్న అత్యాచాలకు, దాడులకు నిరసనగా.. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో... చేపట్టిన బంద్ విజయవంతమైంది.. వర్తక వ్యాపా రాలు బంద్ కు సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ ఐక్య వేదిక నాయకులు కేంద్రే నారాయణ, గేడం నాగేందర్ లు మాట్లాడుతూ... బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అత్యాచారాలను, హత్యలను, దాడులను, ప్రపంచ ఐక్యవేదికైనా ఐక్యరాజ్యసమితి తక్షణం స్పందించి... బంగ్లాదేశ్లో అల్పసంఖ్యాకులుగా ఉన్న హిందువులపై దాడులు జరిపిన వారిపై విచారణ కమిటీ వేసి బాధ్యులైన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బాంగ్లాదేశ్ లో ఉన్న హిందూ సోదర సోదరీమణులకు అండగా భారతదేశంలో ని హిందువులందరూ ఉన్నారని ఎలాంటి భయాందోళనలు చెందకుండా ప్రశాం తంగా ఉండాలని కోరారు. ఈ బంద్ కార్యక్రమంలో ఇచ్చోడ లోని హిందూ ఐక్యవేదిక నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉట్నూర్ డి.ఎస్.పి సిహెచ్ నాగేందర్...ఇచ్చోడ సిఐ భీమేష్ ఆధ్వర్యంలో... ఇచ్చోడ, సిరికొండ, నేరడిగొండ ఎస్ఐలతో , సిబ్బంది తో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

# రూపాయికి శస్త్ర చికిత్స చేసేదెలా

## దిగుమతుల భారం తగ్గిస్తేనే ఫలితం -రూపాయి బలహీనంతో భారంగా విదేశీ విద్య

ముంబై,ఆగస్టు16 రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం 2014 ఆగస్టు 14న డాలర్‌కు 61.05 పైసలు. ఈ పదేళ్లలో అది ఇప్పుడు రూ.83 నుంచి 84 మధ్యకి చేరుకుంది. ఇదొక్కటి చాలు మనమెంతగా ఆర్థికంగా చితికి పోయామో చెప్పడానికి. రూపాయి బలపడిందంటే మన ఎగుమతులు పెరిగాయని అర్థం
చేసుకోవచ్చు. దీనివల్ల మన విదేశీ మారక నిల్వలు హరించుకు పోతున్నాయి. ఇదంతా కేవలం దిగుమతుల ప్రభావం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మోడీ సాధించిన ఆర్థిక ప్రగతి ఎలా ఉన్నా రూపాయిని మాత్రం పట్టుకోలేకపోతున్నారు. నిజంగా రూపాయికి శస్త్రచికిత్స చేసే కార్యాక్రమాలు కానరావడం లేదు. మనవాళ్లను అమెరికా పంపించాలంటేనే భయం వెన్నాడుతోంది. చదువుకునేందుకు వెళ్లే పిల్లలకు రూపాయలను బస్తాల్లో పంపినా అక్కడ పిడికెడు డాలర్లు రావడం లేదని వాపోతున్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి దిగజారిపోయి రూపాయి విలపిస్తుండగా, నిత్యావసరాల ధరలు పెరిగి, ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్న తీరు ఎక్కడా ప్రధాని మోడీ ప్రసంగంలో కానరావడం లేదు. 1947లో రూపాయి విలువ డాలర్‌తో సమానం. అంటే ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతావనిలో మనం బాగా అభివృద్ధి సాధించామని ఈ రకంగా పోల్చుకోవాలేమో. డాలర్‌తో రూపాయి మారకం దారుణంగా మారింది. అమెరికా, టర్కీల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో టర్కీ కరెన్సీ అయిన లిరా ఒడిదుడుకుల కు గురికావడంతోనే ఇంతటి పెను మార్పులని అప్పట్లో ఆర్థికమంత్రిగా ఉన్న అరుణ్ జైట్లీ సెలవిచ్చారు. అంటే ప్రపంచంలో ఏ దేశంలో ఏ ఉపద్రవం వచ్చినా మన రూపాయి తట్టుకుని నిలబడేంత బలంగా లేదు. ఇంతటి బలహీనమైన రూపాయి ఎప్పుడు బలపడుతుందా అన్నదే అనుమానం. సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు వచ్చాక ద్రవ్యమారక రేట్లతో ప్రజా జీవనం తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన చమురు ధరలకు నిర్ణయాత్మకమవుతోంది. రూపాయి మారకం విలువ పడిపోతోందని 2014 ఎన్నికలకు ముందు మోడీ కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఇప్పుడు మోడీ వికసిత భారత్ ప్రకటించారు. అయితే రూపాయికి శస్త్రచికిత్స చేయకుండా దీనిని సాధించడం దుస్సాధ్యం. ఇది సాధిస్తే ప్రజలు ఎవరికి వారు ఆర్థికంగా ఎదగలరు. ఎవరి ఆరోగ్యం వారు చూసుకోగలరు. దివంగత ప్రధాని పివి నరసింహారావు మాత్రమే ఇలాంటి దార్శనికతను ప్రదర్శించారు. ఆయన తీసుకున్న సాహసోపేత సంస్కరణలే ఇప్పటికీ మనకు రక్షగా నిలిచాయి. ప్రధాని మోడీ ఇప్పుడు ఈ దిశగా దృష్టి సారించాలి. కఠిన పరిశ్రమ చేయాలి. పివి-మన్మోహన్ ద్వయం తెచ్చిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలనే వాజ్‌పేయ్ ప్రభుత్వం అమలు చేసింది. అలాగే మన్మోహన్ సర్కారు బాటలోనే మోడీ ప్రభుత్వం నడుస్తోంది. కాబట్టి ఆ పార్టీలు పరస్పరం విమర్శించుకోవడం రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప నిజంగా మాత్రం కాదు. రిజర్వు బ్యాంకు రంగంలోకి దిగి రూపాయిని నిలబెట్టాల్సిఉందని చాలామంది సూచిస్తున్నారు. 80శాతం చమురు ఎలాగూ దిగుమతి చేసుకొనేదే కనుక, క్రూడాయిల్ ధర పెరిగి, దేశీయ మార్కెట్‌లో పెట్రో ఉత్పత్తుల రేట్లు మరింత హెచ్చి నిత్యావసర, వినియోగ వస్తువులు ఖరీదు కాక తప్పదు. ఉక్రెయిన్ యుద్ధంతో చమురు లభ్యత మరింత తగ్గి కొత్త కష్టాలు తెచ్చిపెట్టిందన్న ఆందోళనా ఉంది. ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి ఆర్‌బిఐ కష్టాలు పడుతున్న తరుణంలోనే రూపాయి మరింతగా కృశించి పోతున్నది. రూపాయిని కాపాడటానికి రిజర్వుబ్యాంకు వద్ద అనేక మార్గాలు ఉండివుంటాయని, తగిన సమయంలో నిర్ణయాలు చేస్తుందని ఆర్థిక నిపుణులు హామీ ఇస్తున్నప్పటికీ, ఈ దుస్థితి ఎంతకాలం కొనసాగుతుందన్నది అర్థంకాని ప్రశ్న. రిజర్వుబ్యాంకు చర్యలు సామాన్యుడికి ఉపశమనం ఇవ్వలేని కాలం కూడా దాపురించవచ్చు. రూపాయి బలహీనతలను గుర్తించి తగు శస్త్ర చికిత్సలకు దిగాలి. లేకుంటే ఆర్థిక ద్రవ్యోల్బణం,ధరల స్వారీ పెరగగలదు. పెద్దనోట్ల రద్దు వంటిచర్యల కారణంగానే ఆర్థిక సంక్షోభం ఉత్పన్న మైందన్న వాదన ఇప్పటికీ ఉంది. ఎందుకంటే ఆనాటి నుంచి నేటి వరకు ఆర్థికరంగం తిరోమనంలోనే ఉంది. తన అధికారాన్ని దుర్వినియోగ పరుస్తూ మోదీ ప్రభుత్వం రిజర్వుబ్యాంకును నోరులేని దానిగా మార్చి
వేసిందని విపక్షాలు అంటున్నాయి. ఆర్థిక రంగంలో కొత్త ఉత్పాతాలను తట్టుకొని నిలబడగల స్థితిలో ప్రజలు లేరు. ద్రవ్యోల్బణం అదుపు తప్పితే మరిన్ని కష్టాలు తప్పవు. బ్యాంకు వడ్డీరేట్లు పెరగడం, రుణాలమీద ప్రభావం వంటి సమస్యలు కూడా అనేకం. రూపాయి పతనమవుతున్నందున పెట్టుబడిదారులు డాలర్ సురక్షిత మైనదిగా భావించడంతో విదేశీ మారకద్రవ్య నిల్వలు కూడా తరిగి పోతున్నాయి. డాలర్ విలువ కారణంగా వాణిజ్యలోటు హెచ్చుతూ ఐదేళ్ళ గరిష్టానికి చేరింది. రూపాయి విలువ తగ్గుదలతో ఎగుమతులకు మేలు జరగవచ్చని కొందరంటున్నారు. అయితే ఇప్పటికే అమెరికా, ఐరోపా మార్కెట్లలో విధించిన నిబంధనలవల్ల వాటికి ముప్పు ఏర్పడిన వాస్తవాన్ని విస్మరించరాదు. అంతేగాక దిగుమతుల భారం వల్ల ఆర్థిక వ్యవస్థకు కలిగే నష్టాన్ని గుర్తించాలి. డాలర్లు మన దేశం నుంచి తరలి పోకుండా పరిమితం చేయడానికి విలాస వస్తువుల విచ్చలవిడి దిగుమతులపై ఆంక్షలు విధించడం అవసరం అన్న భావనా ఉంది.

# పీజీ విద్యార్థినికి మద్దతుగా నేడు వైద్య సేవలు బంద్


INDIAN MEDICAL ASSOCIATION
METPALLY BRANCH
Dist: Jagitial (T.S.)

President : Dr.J.Gangasagar M.B.B.S., DCH, Sri Venkateshwara Childrens Hospital, Metpally. Cell: 91103 77919
Hon. Secretary : Dr.Ananda Babu M.S.(Gen Surgeon), Thirumala Nursing Home, Metpally. Cell: 98482 76434

Vice President : Dr. Ravi M.S.(Gen Surgeon)
Joint Secretary : Dr. Trilok Kumar M.S.(Ortho)
Treasurer : Dr. Vidya Sagar Reddy M.D.(Paed)
Members of Central Council : Dr. Venkat J.N M.B.B.S. DNB; Dr. Hepsibha M.D., D.G.O
Members of State Council : Dr. M.Venkat Reddy M.S. Gen. Surgeon; Dr. Jacob Kiran M.D.(Phy), DMRD
Family Benefit Scheme : Dr. Thriveni Reddy M.S.(OBG)
Executive Members : Dr. Ramchander Reddy M.B.B.S.; Dr. Vijay Bhaskar Reddy M.B.B.S.; Dr. Fazalullah Baig Mirza M.B.B.S. D.A.; Dr. Nirmal Reddy M.S. (Ortho)

ప్రెస్ నోట్

17.08.2024 శనివారం ఉదయం 6 గంటల నుండి 18.08.2024 ఆదివారం ఉదయం 6 గంటల వరకు (24 గంటలు)

Dr. Gangasagar J. President
Dr. Ananda Babu. General Secretary

మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 16 : ఆర్ జి కె ఏ ఆర్ వైద్య కళాశాలలో పీజీ విద్యార్థినిని దారుణంగా పైశాచికంగా హత్య చేసినందుకు నిరస నగా స్వాతంత్ర దినోత్సవము నాడు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థిని విద్యార్థులపై దౌర్జన్యం చేసినందుకు నిరసనగా శనివారం 6 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు ఓపి మరియు ఎలెక్టివ్ సేవలను దేశవ్యాప్తంగా నిలిపివేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుందమీ, ప్రజలందరూ సహకరించాలని మెట్ పల్లి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ , అధ్యక్షుడు డాక్టర్ గంగాసాగర్, కార్యదర్శి డాక్టర్ ఆనంద్ బాబు పిలుపునిచ్చారు.

# 14 వ రోజుకు చేరిన జగిత్యాల జర్నలిస్టుల నిరసన దీక్షలు



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 16 :
ఇళ్ల స్థలాల సాధన కోసం జగిత్యాల జర్నలిస్టులు చేపట్టిన నిరసన దీక్ష 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. జర్నలిస్టుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం వెంటనే తీర్చాలని కోరారు. సమస్య పరిష్కారమయ్యే వరకు తాము మద్దతు ఇస్తామని ప్రకటించారు. జగిత్యాల రియల్ ఎస్టేట్, బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు దీక్ష చేపట్టిన జర్నలిస్టులకు తమ సంఘీభావం తెలుపుతూ 14వ రోజు దీక్షలను నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్లస్థలాలు మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రజా సేవ కోసమే పనిచేస్తున్న జర్నలిస్టుల న్యాయమైన కోరికను తీర్చే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముసిపట్ల లక్ష్మీనారాయణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు జమాల్, తిరుపతి, శేఖర్,శివ అబ్దుల్ సలాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్.. ఏడు లక్షల ఆస్తి నష్టం

## కట్టు బట్టలతో మిగిలిన బాదితులు

## ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న బాధితులు



మాచర్ల, ( మన వెలుగు ) ఆగస్టు 16 : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఫ్రిజ్లో మంటలు చెలరేగి ఇల్లు మొత్తం దగ్ధమైన ఘటన శుక్రవారం మాచర్ల పట్టణంలోని వినాయకుని గుట్ట ప్రాంతంలో జరిగింది. బాధితులు బొనిగె మాణిక్యం దంపతులు తెలిపిన వివరాల ప్రకారం ఫ్రిజ్ నుండి మంటలు చెలరేగడంతో భయంతో పరుగులు తీశామని, వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు తెలియజేయడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. ఈలోపే ఇల్లు మొత్తం మంటలు అంటుకొని వంట సామాను దుస్తులు 30వేలు నగదు, నగలు కాలి బూడిద అయినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. బాధితులు కట్టుబట్టలతో బతికి బయటపడ్డారు. అంతా కోల్పోయి కట్టు బట్టలే మిగిలాయని ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

# రుణమాఫీ అంకెల గారడీ

## రైతు భరోసనే రుణమాఫీగా చూపించిన ముఖ్యమంత్రి రేవంత్- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



కరీంనగర్, ( మన వెలుగు ) ఆగస్టు 16 : రుణమాఫీ అంకెల గారడీ అని, రైతు భరోసనే రుణమాఫీగా ముఖ్యమంత్రి రేవంత్ చూపిస్తున్నడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అరకొర రుణమాఫీ చేసి రైతును నమ్మించి మోసం చేసారు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసమే అబద్దాలు, అబద్దాలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అవే అబద్దాలతో పాలన సాగిస్తోంది, నమ్మిన రైతాంగాన్ని కాంగ్రెస్ అత్యంత గోరంగ మోసం చేసింది,ఒకే వేదికపై రుణమాఫీ గురించి మంత్రుల తలోమాట, అబద్దాలు ఆడుతూ అడ్డంగా దొరికిన మంత్రులు,భట్టి విక్రమార్క రుణమాఫీకి 6 వేల కోట్లు విడుదల, తుమ్మల నాగేశ్వర రావు రుణమాఫీ కీ 31 వేల కోట్లు విడుదల అంటున్నారని, రూ.2 లక్షల రుణమాఫీ గెలిచిన వెంటనే (డిసెంబరు 9) ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోట గొప్పలు ప్రజలు చెప్పిన విషయం అందరూ విన్నారని, రుణమాఫీ అంటూ రాష్ట్రంలోని అన్ని గుడుల మీద ఒట్లు పెట్టిన రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా మోసం చేశాడులని, చివరకు సగం మంది రైతులను మోసం చేసారని, బీఆర్ఎస్ సర్కారు 2018లో రూ.లక్ష వరకు రుణమాఫీకి 36.68 లక్షల లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నా మని, ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు రూ.2 లక్షల వరకు రుణమాఫీకి మూడు విడతల్లో సుమారు 23.75 లక్షల మంది రైతులకు మాత్రమే, ఇచ్చి దాదాపు 46.25 లక్షల రైతులు రుణమాఫీకి నోచుకోలేకపోతున్నారని, మా ప్రభుత్వం హయాం లో కన్నా 13 లక్షలు తగ్గిన అర్హులు, మా హయాం లో చేసిన రుణమాఫీకి అర్హులైన రైతులతో పోల్చితే, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీకి అర్హులైన రైతుల సంఖ్యను వివిధ కారణాలను చూపి తగ్గించిందని, మా హయాం హయాం కంటే, కాంగ్రెస్ పాలనలో రుణమాఫీ పొందే రైతుల సంఖ్య 13 లక్షలు తగ్గిందని, అర్హుల సంఖ్య తగ్గడంలోమతులబు ఎంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని, 2014లో కేసీఆర్ సర్కార్ లక్ష లోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించ్చించి సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చారని, 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్ధిదారుల సంఖ్య సుమారు 37 లక్షలు, బీఆర్ఎస్ సర్కారు చేసిన రూ.లక్ష రుణమాఫీతో పోల్చితే..! కాంగ్రెస్ 2లక్షల రుణమాఫీ ఖర్చు చేసింది చాలా తక్కువ, కాంగ్రెస్ సర్కారు రైతు రుణ మాఫీలో అడ్డగోలు కోతలు పెట్టి, లక్షల మంది రైతులను అనర్హులుగా తేల్చి, వారి కడుపులు కొట్టిందని, కాంగ్రెస్ పార్టీ హయాంలో పడ్డ కష్టాల నుండి బయటపడేసేందుకు బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ రుణమాఫీ చేశారని, మూడో విడతలోనైనా తమకు న్యాయం జరుగుతుందేమోనని రైతులు ఆశపడ్డారని, మూడో విడతలో 6 లక్షల మంది రైతుల కు మాత్రమే ఇచ్చారు మిగతా వారి సంగతి ఏందో చెప్పలేదు చేస్తారా ఇవ్వరా రైతులకు నమ్మకం లేదని,మొదటి విడతలో జూలై 18.న రూ.లక్ష వరకు రుణాలు ఉన్నవారిలో 11.34 లక్షల మందికి మాత్రమే రూ.6 వేలకోట్ల రుణాలను మాఫీ చేసిందని, జూలై 30.న రెండో విడతలో రూ.1.5 లక్షల వరకు రుణం ఉన్నవారిలో 6.40 లక్షల మందికి మాత్రమే రూ.6,190 కోట్లు మాఫీ చేసిందని, మూడో విడతల్లో కలిపి రూ.23.75 లక్షల మందికి18,190 కోట్లు మాత్రమే మాఫీ చేసిందని,

ముఖ్యమంత్రి రుణమాఫీ కి పాస్ బుక్ ప్రామాణికమైతే మళ్ళీ రేషన్ కార్డు ఎందుకని,రుణమాఫీ కి పట్టాదారు పాస్ బుక్ ప్రాతిపదికని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తామని చెప్పిండ్రు కానీ తండ్రి రేషన్ కార్డులో వారి పేర్లు ఉంటాయని, వాళ్ల పేరు మీద భూమి ఉంటే వీరికి రుణమాఫీ వర్తిస్తుందా లేదా అని, రైతులు బాగుండాలి అన్న సంకల్పంతో వ్యవసాయ రంగం బలోపేతం కోసం కేసీఆర్ గారు పనిచేశారని, 23.75 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేస్తే మరి మిగతా రైతుల సంగతి ఏంటని, రెక్కాడితే కాని డొక్కాడని పేద కుటుంబం సాగు కోసం బ్యాంకులో తీసుకున్న వేలల్లో లోన్.. కాంగ్రెస్ రుణమాఫీతో తీరుతుందని, రైతులు ఆశపడ్డారు. అన్ని అర్హతలున్నా ఆయన రుణం మాఫీ కాలేదు. దిక్కుతోచని పరిస్థితుల్లో రైతన్నలు ఉన్నారని, గ్రామాలలో రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ పడిగాపులు గాస్తున్నారు..! చిన్న, చిన్న కారణాలతో రైతుల రుణమాఫీని తిరస్కరిస్తు న్నారు, ప్రజావాణిలో బోరున విలపించిన పేదరైతును పట్టించుకోని అధికారులని, రైతుకు భరోసా ఉన్నట్లా...లేనట్లా అని, డిసెంబరు 9న 15 వేల రైతు భరోసాన్న ముఖ్యమంత్రి హామీలు నీటి మీద రాతలే అని తెలిపోయిందని, రైతుభరోసాకు దిక్కు లేదు. కౌలు రైతులరైతు కూలీల సంగతేంటి, రైతులు భరోసా ఇస్తారా ఇవ్వరా తెల్చ చెప్పండి..! ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే రైతుభరోసాను ఎన్ని ఎకరాలకిస్తారో చెప్పండని, మీరు చెప్పిన ప్రకారం రైతు భరోసా 17 కోట్లు కౌలు రైతులను కలిపితే రైతుల కన్న ఎక్కువ సంఖ్యలో ఉంటే రైతు కూలీలను కలిపితే 34 వేలు కౌలు రైతులు 2 వేలు కలిపితే 36 వేల కోట్లు అవుతాయని,

రైతులకు ఇచ్చిన రైతు బంధు మీ రైతు భరోసా ఎగ్గొట్టి రైతును ముంచిండ్రు దానికి 2 లక్షల రుణమాఫీ చేసినట్లు గొప్పలు చెప్పుకుంటుండ్రని, రైతులకు రైతు బంధు ఎగ్గొట్టి ఇవే అవి అవే ఇవి అని మాటల గారడీ, అంకెల గారడీ తప్ప ఏమీ లేదు ఇది రైతులకు తెలుసా అని, వడ్లకు రూ. 500 బోనస్, రైతు భరోసా ఎకరానికి రూ. 7,500 ఇచ్చేదాకా విడిచి పెట్టం..! రైతుకూలీలకు రూ.12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలుఇవ్వడంపై స్పష్టతనివ్వాలని, రైతుభరోసా, రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వమని, కాంగ్రెస్ మానిఫెస్టోలో హామీ ఇచ్చినట్టు రూ.2 లక్షల వరకు ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలని, అర్హులైన అందరు రైతులకూ రైతుబంధు విడుదల చేయాలని,

అలాగే కెసిఆర్ పై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారిక వాట్సాప్, చానల్ లో అసత్యం ప్రచారాన్ని పూర్తిగా ఖండిస్తున్నామ న్నామని,కెసిఆర్ తెలంగాణ ఉద్యమం లో కూడా ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ విలీనం గురించి పై స్పందించిన కొప్పుల ఈశ్వర్ ఇది పూర్తిగా అవాస్తవం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కి లక్షల కార్యకర్తలు ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్, మాజీ మేయర్ రవిందర్ సింగ్ పాల్గొన్నారు.

# నార్నూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఉట్నూర్, ( మన వెలుగు ) ఆగస్టు 16 :
ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ లోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించి రికార్డులు, రిజిష్టర్ లను, ఆసుపత్రి లోని ప్రతీ గదిని సందర్శించి గర్భిణీ స్త్రీకి చేస్తున్న ట్రీట్మెంట్ పై ఆరా తీసి బలమైన ఆహారం తీసుకోవా లని అన్నారు. జిల్లా పాలనాధికారి రాజర్షి షా శుక్రవారం నార్నూర్ లోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా పాలనాధికారి రాజర్షి షా సందర్శించారు. రిసెప్షన్ రూమ్ లోని రిజిష్టర్,
రికార్డులను పరిశీలించి రిజిష్టర్ లో నమోదు చేసిన జ్వర సంబంధిత వివరాలను పరిశీలించి మలేరియా, డెంగ్యూ, సాధారణ జ్వరాలకు సంబంధించి రిజిష్టర్ లు వేరువేరు గా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్యాధికారి, ఎంపిడిఒ, ఎంపీ ఓ, ఏపియం , కారోబార్ లు కలసి ఫీవర్ సర్వే, పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత పై ఫీల్డ్ విసిట్ ఇంటింటి సర్వే ఉదయం 7 గంటల నుంచి 9.00 గంటల వరకు, సాయంత్రం 3.00 గంటల నుండి 5.00 గంటల వరకు చేయాలని ఆదేశించారు. వైద్యుల కొరత ఉన్నందున ఇద్దరిని నియమించడం జరుగుతుందని ఒకరు తప్పనిసరిగా నైట్ డ్యూటీ కి నియమించాలని జిల్లా వైద్యాధికారి నరేందర్ ను ఆదేశించారు. ర్యాపిడ్ టెస్టులు, బ్లడ్ టెస్ట్ చేయాలని పరికరాలు పనిచేయక పోతే రిపేర్ చేయించుకోవాలని బయోగ్రాఫీ మిషన్, మైక్రో స్కోప్ రిపేర్ చేయించుకొని వైద్యం అందించాలని అన్నారు. ఏ.ఎన్.సి గదిలో ట్రీట్మెంట్ తీసుకుంటున్న గర్భిణీ స్త్రీ తో మాట్లాడుతూ బలమైన ఆహారం తీసుకోవడం వలన తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, అంగన్వాడి లో ఇస్తున్న పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రికి ఎల వచ్చావు అని ప్రశ్నించగా ఆటోలో వచ్చానని తెలపగా 102 అంబులెన్స్ పనిచేయడం లేదా అని అడగగా సర్వీస్ కు వెళ్లిందని, 5,6 గురు ఉంటేనే అంబులెన్స్ వెళు తుందని, ఒక్కరి కోసం రావడం లేదని జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్లగా వివరాలు సేకరించి రిపోర్ట్ సమర్పి చాలని వైద్యాధికారి ని ఆదేశించారు. ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, త్రాగునీరు లేవని, టాయిలెట్స్ శుభ్రంగా చేయడం లేదని, తదితర సమస్యలను పేషంట్ తో వచ్చిన వారు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. నార్నూర్ నుండి గాది గూడ కు రోడ్ సౌకర్యం కల్పించాలని, నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందున పరిష్కరించాలని, వైద్యులను నియమిచాలని, తదితర సమస్యల పై గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళగా వైద్యులను పది రోజుల్లో నియమిస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఆసుపత్రి చుట్టుపక్కల పరిసరాలు శుభ్రం చేయాలని ఆదేశించినా చేయకపోవడం తో ఎంపీ ఓ ను పిలిచి ఎందుకు పిచ్చిమొక్కలు తొలగించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసి ఎంపీఓ స్వప్న శీలను సస్పెండ్ చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజలింగం, వైద్యాధికారి రాంబాబు,ఎంపిడిఓ జవహర్, పంచాయితీ సెక్రటరీ, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.